


**సాగర్‌లో నీటి కష్టాలు.. కాలనీవాసులు విలవిల...**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 21 ఏప్రిల్, 2024 | పేజీలు : 5


# చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా

### వ్యయ ఖర్చుల లెక్కలు పక్కాగా ఉండాలి
### నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు కళ్యాణ్‌కుమార్‌దాస్



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్ :** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వ్యయ పరిశీలన ఖర్చులు పక్కాగా ఉండాలని నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు కళ్యాణ్‌కుమార్‌దాస్ సూచించారు. సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్, కోదాడ,సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని విధులు నిర్వహిస్తున్న ఎఫ్‌ఎస్‌టి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి, వివిటి, జిఎస్‌టి సహాయ వ్యయ పరిశీకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, ఎస్పీ రాహుల్‌హెగ్డే, అదనపు కలెక్టర్ బి.ఎస్.లతతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికలలో అకౌంటింగ్ విధానం, సీజర్, జిఎస్టీ, ఎక్సైజ్ కేసులు అధికంగా నమోదు చేయాలని సూచించారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్‌లలో నియమించిన బృందాలు నిరంతరం నిఘా పెంచి ప్రతి వాహనాన్ని తనిఖీ చేపట్టాలని సూచించారు. పెయిడ్ ఐటమ్స్, సోషల్ మీడియా ఐటమ్స్ రేట్ కార్డు ప్రకారం ఖర్చు వ్యయాన్ని అభ్యర్థి ఖాతాలో జమ చేయాలని అలాగే ప్రకటనలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని లేని యెడల ఖర్చు వ్యయాన్ని జమ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో 13 నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఏడు మండలాలు, రెండు మున్సిపాలిటీలు, కోదాడ నియోజకవర్గ పరిధిలో 6 మండలాలు, ఒక మున్సిపాలిటి, సూర్యాపేట నియోజకవర్గంలో 4 మండలాలు, ఒక మున్సిపాలిటి ఉందని, మొత్తం 21 ఎంసిసి బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 875 పోలింగ్ కేంద్రాల పరిధిలో 7,39,757 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. 86 మంది సెక్టార్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని 78 రూట్స్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సి విజిల్‌లో 19 దరఖాస్తులు అందగా 6 డ్రాప్ అవ్వగా 13 పరిష్కరించబడివని అన్నారు. గ్రీవెన్స్ ద్వారా 179 కేసులకు గాను 157 ఇప్పటికే పరిష్కరించామని మిగిలిన 22 కేసులకు సంబంధించిన బాధితులు ఆధారాలు చూపితే అందచేస్తామని ఐటి పరిధిలో 2 కేసులు ఉన్నాయని వివరించారు. మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో నియమించిన బృందాలు నిరంతర తనిఖీలు చేపట్టి నగదు, బంగారం, ఇతర వస్తువులు సీజ్ చేస్తున్నట్లు వివరించారు.జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే వివిధ టీమ్స్ ద్వారా మూడు సెగ్మెంట్‌లలో రూ.4కోట్ల 60 లక్షలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 7 చెక్ పోస్టుల పరిధిలో ఉన్నాయని, 78 రూట్స్‌గా విభజించి గట్టి నిఘా పెంచామన్నారు. 114 సమస్యాత్మక ప్రాంతాలలో 160 పోలింగ్ కేంద్రాల్లో గట్టి నిఘా పెంచామని వివరించారు. కేంద్ర బలగాలు నిరంతరం తనిఖీలు చేస్తున్నారని తెలిపారు.కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్, డిజిటల్ బ్యాంకింగ్ ట్రాన్సక్షన్స్ సెంటర్, ఎలక్షన్ ఇంటిగ్రెటెడ్ కంట్రోల్ రూమ్‌లను జిల్లా కలెక్టర్‌తో కలసి పరిశీలించారు. కార్యక్రమంలో డిఎఫ్‌వో సతీష్‌కుమార్,సీఈవో అప్పారావు, డిఆర్డీవో మధుసూధన్ రాజు, ఎల్‌డిఎం బాపూజీ, ఎంసిసి నోడల్ అధికారి సతీష్ కుమార్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి పద్మ, ఆర్డీవోలు సూర్యనారాయణ,శ్రీనివాసులు, వేణుమాధవ్, తహసీల్దార్‌లు, బ్యాంకు అధికారులు, పోస్ట్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల్లో సెక్టార్ అధికారుల బాధ్యతలు కీలకం

### కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** జిల్లాలో లోక్‌సభ ఎన్నికలు 2024 నేపథ్యంలో సెక్టార్ అధికారుల బాధ్యతలు కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.లోక్‌సభ ఎన్నికల సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని సెక్టార్ అధికారులు చేపట్టవలసిన కార్యక్రమాల విధివిధానాలపై శనివారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులు తమ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను తరచుగా తనిఖీలు చేసి సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజవర్గానికి 29 మంది సెక్టార్ అధికారులను,9 ఎఫ్ఎస్‌టి టీమ్‌లు, 9 ఎంసిసి టీమ్‌లు, 3 ఎస్ఎస్‌టి టీమ్‌లు, 5 సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, అన్నిశాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించా లన్నారు.సెక్టార్ అధికారులు ఈవీఎంలను పోలీస్ ఎస్కార్ట్ వాహనంలోనే తరలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన,సౌకర్యాల ఏర్పాటు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్స్‌లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్ని కేంద్రాలలో పోలింగ్‌కు ముందు రోజు ఏర్పాట్లు చేయుట, పోలింగ్ రోజున పోలింగ్ అధికారి సిబ్బంది విధులు పూరించవలసిన పత్రాలపై అవగాహన కల్పించుట,12 డిఫామ్‌ను ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో 85 సంవత్సరాల పైన వయస్సున్న వృద్ధులకు, వికలాంగులకు అందచేయించాల్సిన బాధ్యతలు, హోమ్ ఓటింగ్ సమయంలో ఓటింగ్ విధాన్నా తప్పకుండా వీడియో రికార్డు చేయాలన్నారు. పోలింగ్ రోజున ఓటింగ్ యంత్రాలు సరిగా పనిచేయకపోతే వాటి స్థానంలో రిజర్వ్‌లో ఉన్న యంత్రాలను ఉన్నతాధికారుల సూచనల మేరకు తరలించుట తదితర అంశాలపై సెక్టార్ అధికారులు విధులు నిర్వహించవలసి ఉంటుందన్నారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో ముఖ్యులు సందర్శించినప్పుడు పివో డైరీలో తప్పక రాయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన, పోలింగ్ యంత్రాల నిర్వహణ తీరు తదితర అంశాలపై స్టేట్ మాస్టర్ ట్రైనర్ రమేష్‌తో అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని సరిహద్దు చెక్ పోస్టులలో నిరంతరం అన్ని వాహనాలు తనిఖీలు చేస్తున్నామని ఇప్పటి వరకు హుజూర్‌నగర్ అసెంబ్లీ పరిధిలో ఎక్సైజ్ ద్వారా 106 కేసుల నమోదు చేశామని, 75 మంది అరెస్ట్ చేశామని, రూ.26.88 లక్షల విలువగల 6699 లీటర్ల మద్యం సీజ్ చేశామని, 16 వాహనాలు సీజ్ చేశామని తెలిపారు.సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, ఆర్డీవో శ్రీనివాసులు, ఎక్సైజ్ సూపరిండెంట్ లక్ష్మ నాయక్, డియస్పీ శ్రీధర్‌రెడ్డి, తహసీల్దార్‌లు, ఎంపిడివోలు, ఎక్సైజ్ అధికారులు, సెక్టార్ అధికారులు, మాస్టర్ ట్రైనర్స్, రమేష్,శ్రీనివాస్,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

### జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ప్రస్తుత వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి ఇబ్బంది రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక రైతువేదికలో ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్యల తలెత్తకుండా చెడిపోయిన బోర్లకు, చేతిపంపులకు మరమ్మతులు చేపట్టాలన్నారు. అవసరమైతే స్థానికంగా ఉన్న రైతుల పొలాల్లో అద్దె బోర్లతో నీటిని సరఫరా చేయాలన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో వ్యవసాయ పనులు లేనందున జాబ్‌కార్డు కలిగిన ప్రతి కూలీకి పనులు కల్పించాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధిహామి పనులు చేసే చోట కూలీలకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. నిర్ధిష్ట కొలతలతో గరిష్ట వేతనం కూలీలు పొందేలా చూడాలన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి కొనుగోలు సవ్యంగా జరిగేలా చూడాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా విద్యార్థులకు ఏకరూప దుస్తులను పాఠశాల పునఃప్రారంభం నాటికి అందించాలన్నారు. కార్యక్రమంలో డీపీవో మురళి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అదనపు సహాయ సంచాలకులు నవీన్‌కుమార్, ఎండీపీవో శేషగిరిశర్మ, ఏఈలు, ఎంపీవో పద్మ, ఏపీవో కళావతి, ఏపీఎంలు శేషయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలపై అప్రమత్తత అవసరం

### రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి



## అన్నదానం మహాదానం



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** అన్ని దానాల్లో కెల్లా అన్న దానం మహా దానమని ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకులు,సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్ అన్నారు. శనివారం వర్షిని జన్మదినం సందర్భంగా ఆశ్రమ చిన్నారులకు అన్నదానం, పండ్లు, మిఠాయిలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఆధారం లేని అనాథ పిల్లలకు మానవతా దృక్పదంతో చేయూతనందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రమాబాయి, సుధారాణి, చిన్నారులు పాల్గొన్నారు.

## బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసింది చంద్రబాబే

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ఉమ్మడి రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసింది టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని పార్టీ పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. చంద్రబాబు 74వ జన్మదినం సందర్భంగా శనివారం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ప్రచార కార్యదర్శి ఉప్పలపాటి గోపాలకృష్ణ, దళిత అధికార ప్రతినిధి, నూకపంగు కాశయ్య, రాష్ట్ర వాణిజ్య సెల్ ఉపాధ్యక్షుడు ఏచూరి అనంతరాములు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ సైదులు, రావిరాల నాగేందర్, పి.శంకర్‌రావు, గర్దాసు ప్రభాకర్, సజ్జల వెంకట్‌రెడ్డి, అనుముల సైదులు, బొల్లెద్దు నవీన్ శోభానాద్రి పాల్గొన్నారు.

## జెడ్‌పి సిఇఒ పరామర్శ



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** దామరచర్ల మండలం యుపీఎస్ తిమ్మాపురం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నకిరేకంటి సైదులు శనివారం బొత్తలపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి చేరుకోని సైదులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల విద్యాధికారి బాలాజీనాయక్, దిలావర్‌పూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సైదానాయక్, పీఆర్‌టీయూ జిల్లా నాయకులు గుడిపాటి కోటయ్య, దామరచర్ల బాధ్యులు మందుల అశోక్, సైదిరెడ్డి, వెంకట్‌రెడ్డి, రవీందర్, కుర్ర భిక్షం, హరి, శ్రీనివాస్, నాగరాజు, శ్రీనివాస్‌నాయుడు తదితరులు ఉన్నారు.

## వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/కోదాడరూరల్ :** ఉపాధిహామీ కూలీలు వడదెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి సూచించారు.శనివారం మండలంలోని గుడిబండ గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు ఆరోగ్య శాఖ సరఫరా చేసిన ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఆయన ఉపాధి కూలీలకు పంపిణీ చేసి మాట్లాడారు. ఎండ తీవ్రత లేని సమయంలో పనులు చేసుకోవాలని,తగిన జాగ్రత్తలతో వడదెబ్బ తగలకుండా పనులు పూర్తి చేయాలన్నారు.నీళ్లు ఎక్కువగా తాగాలన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం తరచుగా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ భూతం భిక్షం, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నివారణకు కృషి చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట :** సైబర్‌నేరాల నివారణకు పోలీస్ సిబ్బంది కృషి చేయాలని సైబర్ సెక్యూరిటీ డియస్పీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే ఆదేశాల మేరకు శనివారం ఎస్పీ కార్యాలయం పోలీస్ సిబ్బంది సైబర్ మోసాల నివారణపై అవగాహణ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డియస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సాంకేతికత పెరిగి అదేస్థాయిలో అంతర్జాల ఆర్థిక మోసాలు పెరిగినాయని అన్నారు. సామాజిక మాధ్యమాలకు బలమైన పాస్‌వర్డ్ పెట్టుకోవాలని, పుట్టిన తేదీలు, ఫోన్‌నెంబర్ లాంటివి పెట్టుకోవడం వలన ఫేస్‌బుక్ లాంటి అకౌంట్స్ సైబర్‌మోసగాళ్లు హ్యాక్ చేస్తున్నారని అన్నారు. మొబైల్ నందు యాప్స్ డౌన్‌లోడ్ చేసే క్రమంలో ఫోన్ అనుమతులు ఇవ్వడం వలన కూడా సైబర్ మోసాలకు గురవుతామని ఆయన తెలిపారు. సైబర్ నేరాల తీరుపై జిల్లా పోలీస్ కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక పాటలతో అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీ నారాయణ,ఆర్‌ఎస్ఐ అన్వర్, కళాబృందం సభ్యులు,ఆర్మ్‌డ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భువనగిరిలో 3వ రోజు ఐదుగురి నామినేషన్



**ప్రజాపక్షం / యాదాద్రి :** లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మూడవ రోజు శనివారం నాడు ఐదుగురు నామినేషన్లు దాఖలు చేసారని భువనగిరి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా ధీరావత్ గోపి నాయక్ ఒక సెట్ నామినేషన్ వేశారు. అలాగే బహుజన్ రిపబ్లిక్ సోషలిస్ట్ పార్టీ అభ్యర్థిగా కదిరే కిరణ్ కుమార్ ఒక సెట్ నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా ఊదరి మల్లేశం రెండు సెట్ల నామినేషనలు వేశారు. అలాగే బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థిగా పెంట రమేష్ ఒక సెట్ నామినేషన్ వేశారు. కొంగరి లింగస్వామి ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్
# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్ :** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఓటు ఆవశ్యకతపై వృద్దులు,వికలాంగులు, ట్రాన్స్‌జెండర్స్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం కల్పించిన సదుపాయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం వృద్దులు 17,216 మంది ఉండగా 85 సంవత్సరాల వయస్సు పైబడిన వారు 6425 మంది ట్రాన్స్ జెండర్స్ 55, అంగవైకల్యం ఉన్న వారు 13,421 మంది ఉన్నారన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో గుర్తించిన కేంద్రాల్లో ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా 729 వీల్‌చైర్, ఆటో సదుపాయం, వాలంటీర్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులు 96శాతం ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారన్నారు. పోలింగ్ రోజున 85 సంవత్సరాలు పైబడిన అలాగే మంచానికే పరిమితమైన వారికి హోమ్ ఓటింగ్ సద్వినియోగం చేసుకునేలా పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు.నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్‌ల్లోని 729 ప్రాంతాల్లో సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.వయోవృద్దులు హమీద్‌ఖాన్, విద్యాసాగర్, లక్ష్మయ్య, సోమయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క వృద్దుడు తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక వెసులు బాటు హర్షణీయమని గత అసెంబ్లీ ఎన్నికల్లో హోమ్ ఓటింగ్ కల్పించిన సదుపాయాలు అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. వికలాంగులు నయీమ్, కె.సైదులు, లింగయ్య, చింత సతీష్, మధనచారి, జహీర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈసిఐ నిబంధనల మేరకు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు సంతృప్తి ఇచ్చాయని హోమ్ టింగ్ 96శాతం వికలాంగులు సద్వినియోగం చేసుకున్నారని ఈ సారి కూడా అదే విధంగా సదుపాయాలు కల్పించడంతో పాటు నూరుశాతం ఓటింగ్ జరుగుతుందని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ట్రాన్స్‌జెండర్స్ శ్రీలేఖ, రవలి,సాక్షి, చందినిలు మాట్లాడుతూ సమాజంలో మాపై ఎలాంటి వివక్ష చూపకుండా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కల్పించిన సదుపాయాలతో నేరుగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటున్నామని హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఐడి కార్డులు అందచేశారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

## ఓయూ డాక్టరేట్ అందుకున్న నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/కోదాడ :** పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన జిల్లపల్లి నాగేశ్వరరావుకు ఓయూ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసింది. నాగేశ్వరరావు ఓయూలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఇన్ఫార్మాటిక్స్‌లో ఇంజనీరింగ్ పూర్తిచేసిన ఆయన డాక్టరేట్ సాధించాలనే ఆశయంలో పిహెచ్‌డిలో ప్రవేశం పొంది ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ వి.బి. నరసింహ పర్యవేక్షణలో ఇంప్లిమెంటేషన్ ఆఫ్ డీప్ లెర్నిగ్ అండ్ కంప్రెషన్ టెక్నిక్స్ ఆన్ హెల్త్ కేర్ సిస్టం ఫర్ ఇంప్రూవ్డ్ డేటా స్టోరజ్ ఎఫిసైన్సీ అనే అంశంపై పరిశోధన చేశారు. ఆ పరిశోధనకు యూనివర్సిటి అధికారులు పిహెచ్‌డి డాక్టరేట్ అందచేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్దులు నేర్పిన గురువులకు రుణపడి ఉంటానన్నారు. తన తండ్రి స్వర్గీయ జిల్లేపల్లి ప్రసాద్‌కు ఈ అవార్డు అంకితం చేస్తున్నానని తెలిపాడు. కాగా అవార్డు గ్రహీతను కుటుంబ సభ్యులు,బంధువులు ఏబీఎవ గాంధీ, జిల్లపల్లి గాంధీ, కండక్టర్ రామనాథం, డీలర్ శ్రీను, నాగార్జున, సుందర్‌రావు, జిల్లపల్లి మాధవరావు, పిడమర్తి బాబు, పిడమర్తి బొబ్బులు, కుడుముల శ్రీను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## ఆత్మ రక్షణకు కరాటే అవసరం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** ఆత్మ రక్షణ కొరకు కరాటే అవసరం అని ఎస్ఐ ఎం. రామ్మూర్తి అన్నారు. మండల కేంద్రంలోని శివజ్యోతి నగర్ కాలనీలో జరిగిన కరాటే బెల్ట్ ఎగ్జామ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆపదలు ఎదురైనప్పుడు రక్షణ కొరకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జపాన్ కరాటే అసోసియేషన్ చీఫ్ రాపోలు సుదర్శన్, కరాటే మాస్టర్ సురేష్, చంద్రకళ, షటిల్ బ్యాట్మీంటన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు



**ప్రజాపక్షం/మర్రిగూడ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు హైటెక్ సిటీ సృష్టికర్త విజనరి లీడర్ భవిష్యత్ తరాల పేదల పెన్నిధి దైవ స్వరూపం నారా చంద్రబాబు నాయుడు 75 పుట్టినరోజు సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు దోమల వెంకటయ్య, పగడాల లింగయ్య, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, మండల కార్యదర్శి దేవరకొండ సత్తయ్య, మర్రిగూడ టౌన్ కార్యదర్శి నక్క రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాడిరైతు కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం /భువనగిరిరూరల్ :** రామకృ



ష్ణాపురం గ్రామంలో హెరిజ్ పాల సేకరణ కేంద్రంలో పాలను ఉత్పత్తి చేసే రైతు సుబ్బురు ఆంజనేయులు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ మరణించారు. ఆ పాడి రైతు పాల సేకరణ కేంద్రం లోని హెరిజ్ డైరీ లో సభ్యుడై ఉన్నందున 'రైతు ప్రమాద బీమా' క్రింద నామినిగా ఉన్న అతని భార్య సుబ్బూరి కళ్యాణికి 2,02500/ చెక్కును అందజేశారు. హెరిజ్ డైరీ జోనల్ హెడ్ సత్యనారాయణ మాట్లాడుతూ పాడి రైతులకు అవగాహన సదస్సు కల్పించి పాడి పశువులలో మెలకువల గురించి తెలిపారు. సమీకృత పశువుల దాన, క్యాల్షియం, మినరల్ మిక్సర్, నట్టల నివారణ బిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అదేవిధంగా హెరిజ్ డైరీ లో పాలు పోసే ప్రతి రైతుకు రెండు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త వరికుప్పల మల్లేష్ కుటుంబానికి స్థానిక తాజా మాజీ జెన్నాయికోడె నగేష్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు బొబ్బల అంజిరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, చెరుకు శ్రీను, ఎద్దు వెంకశ్వర్లు, పాశం అనంత రెడ్డి, దొంతరబోయిన భాస్కర్, బొంత అంజయ్య, దిగోజు నరసింహ చారి, తవిటి వెంకశ్వర్లు, వరికుప్పల శేఖర్ దొంతరబోయిన మురళికృష్ణ, కొండపల్లి ముత్యాలు, చిత్తర్ల అనిల్, తవిటి రాజు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ



**ప్రజాపక్షం /భువనగిరిరూరల్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదినం సందర్భంగా భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో గల ఏరియా ఆసుపత్రిలో రోగులకు శనివారం పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చి నిరంతరం వారి అభివృద్ధి కోసం పాటుపడిన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తెలుగు యువత రేగు బీరప్ప, టిఎన్ఎస్ఎఫ్ భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు ఆరేపల్లి రాము, పట్టణ ప్రధాన కార్యదర్శి సైదులు, ఇనబోయిన కనకరాజు, ఉడత నరసింహ పాల్గొన్నారు.

## కంచర్ల గెలుపే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలి

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో దామరచర్ల, అడవిదేవుల పల్లి మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కృష్ణారెడ్డి గెలుపే లక్ష్యంగా శ్రేణులు క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో దామరచర్ల జడ్పీటీసీ ఆంగోతు లలితహాతీరాం, డీసీఎంఎస్ జిల్లా ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, అడవిదేవులపల్లి ఎంపీపీ బాలాజీనాయక్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ బైరం సంపత్, మాజీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, నాయకులు రంగారెడ్డి, పెద్దకోటిరెడ్డి, మర్రెడ్డి, భీమానాయక్, శ్రీనునాయక్, వీరనాయక్‌లు పాల్గొన్నారు.

# హాస్టల్ కిరాణా వస్తువుల అక్రమ తరలింపు

**ప్రజాపక్షం / భువనగిరిరూరల్ :** భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి ఓ విద్యార్థి మరణించిన సంఘటన పై పూర్తి విచారణ జరగక ముందే సిబ్బంది హాస్టల్ నుండి మిగిలి ఉన్న కిరాణా వస్తువులను ఆటోలో అక్రమంగా తరలిస్తుండగా, చైల్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు శనివారం పట్టుకున్నారు. హాస్టల్ లో కలుషిత ఆహారం తీసుకొని కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురై, ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి సి.ఎచ్ ప్రశాంత్ మృతి చెందిన విషయం తెలిసిందే. కానీ ఫుడ్ పాయిజన్ కు కారణమైన కిరాణా వస్తువులను ఆటో నెంబర్ TS 27/ T 2170 ఆటో లో మధ్యాహ్నం అక్రమంగా తరలిస్తుండగా యాదాద్రి భువనగిరి జిల్లా బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకష్, భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గ రమేష్ లు ఆటోను అడ్డగించి, ఆటోలోని కిరాణా వస్తువులను తిరిగి హాస్టల్ లోకి పంపించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కొడారి వెంకష్ మాట్లడుతూ గురుకుల పాఠశాలల కో ఆర్డినేటర్ రజని మేడం, రెవెన్యూ డివిజన్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి జైపాల్ రెడ్డి లు హాస్టల్ తనిఖీ చేస్తున్న సమయంలోనే హాస్టల్ సిబ్బంది అక్రమంగా కిరాణా వస్తువులను ఆటోలో తరలించే ప్రయత్నం చేసారని ఆయన ఆరోపించారు. ఆటోను ఆపి డ్రైవర్ ను అడుగుతున్న సమయంలో హాస్టల్ సిబ్బంది ధనుంజయ్ వచ్చి ఆర్డీవో అనుమతి తో పంపిస్తున్నామని చెప్పగా ఆర్డీవో కు ఫోన్ చేయగా నాకు సంబంధం లేదని చెప్పాదని వెంకష్ తెలిపారు. ఆటోను స్వాధీనం చేసుకుని పంచనామా చేయాలని పట్టణ ఎస్సై అరుణ్ కుమార్ కు



పోన్ లో పిర్యాదు చేయగా, మాకు సంబంధం లేదని, కిరాణా వస్తువుల శాంపిల్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్ ద్వారా గతంలోనే సేకరించినట్లు ఎస్సై అన్నట్లు వెంకష్ తెలిపారు. గురుకుల పాఠశాల రీజనల్ కో ఆర్డినేటర్ రజని మేడంకు పోన్ చేయగా ఆమె స్పందించక స్పందించక పోవడంతో అట్టి కిరాణా వస్తువులను తిరిగి హాస్టల్ లోకి పంపించామని ఆయన అన్నారు. గురుకుల పాఠశాలలకు సరఫరా చేసే కిరాణా వస్తువులలో నాణ్యత లోపించినట్లు స్పష్టంగా అర్థం అవుతుందని ఆయన అన్నారు. కిరాణా వస్తువులను సరఫరా చేసే కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హాస్టల్ లో జరిగిన సంఘటన పై పూర్తి స్థాయిలో విచారణ ముగిసేవరకు ఎలాంటి కిరాణా వస్తువులను హాస్టల్ నుండి తరలించరాదని ఆయన డిమాండ్ చేశారు. ఆహార భద్రతా అధికారులు శాంపిల్స్ సేకరించి, ల్యాబ్ కు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రశాంత్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన : మాజీ ఎంఎల్ఏ

**ప్రజాపక్షంయ/ బొమ్మలరామారం :** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు రాక్షస పాలన నడుస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీతమహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను మోసం చేసి ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. డిసెంబర్ 9 తారీకు 2 లక్షల రుణమాఫీ చేస్తానని ఇంతవరకు చేయకుండా కాలం గడుపుతున్నారని, ఇచ్చిన 6 గ్యారంటీలో ఏ ఒక్కటి కనీసం పూర్తిగా అమలు చేయకుండా ఐదు గ్యారంటీలను అమలు చేశామని పబ్బం కడుతున్నారని ఆమె తీవ్రంగా విమర్శించారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తానని మహిళలను మోసం చేశారని ఆమె అన్నారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్ గాంధీ సంతకం ఫోర్జరీ చేసిన వ్యక్తి అని ఇలాంటి వ్యక్తికి ప్రజలు ఓటు వేసే అవకాశం ఏం లేదని, బిజెపి పార్టీకి అసలు క్యాడరే లేదని ఆమె



అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ ఒక మచ్చలేని వ్యక్తి అని అలాంటి మంచి మనసున్న వ్యక్తిని భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదాగాని హరిశంకర్ గౌడ్, స్థానిక ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకష్ గౌడ్, సింగల్ విండో ఛైర్మన్ బాల నరసింహ్మా, నాయకులు మచ్చ శ్రీనివాస్ గౌడ్, గొడుగు చంద్రమౌళి, గూడసింహారెడ్డి, బోనం కూర మల్లేశం, బీరప్ప, మానుక రాజు యాదవ్, మల్లారెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజుకు చేరిన ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** పట్టణంలో అంగరంగవైభవంగా జరుగుతున్న కోదండరాముడి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు శనివారం రెండవరోజుకు చేరుకున్నాయి. ఆలయ నిర్మాణ కమిటీ పర్యవేక్షణలో వేదపండితుల సారథ్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు ఆహ్లాదకరంగా పండగ వాతావరణంలో జరుగుతున్నాయి.ఉదయం మండప పూజ,వేద స్వస్తి,మూలమంత్ర హోమాలు, మహాస్నవనం, మండప పూజలు శాస్త్రోక్తంగా సాంప్రదాయబద్ధంగా జరిగాయి. పలువురు దంపతులు పీటలపై కూర్చొని హోమాల్లో, పూజా కార్య క్రమాల్లో పాల్గొన్నారు. ప్రతిష్ఠాపన మహోత్సవాలకు పట్టణ ప్రజలు, బంధుమిత్రులు, ఆడపడుచులతో కలసి విశేష రీతిలో తరలిరానున్న భక్త జనాన్ని దృష్టిలో ఉంచుకుని



ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేసింది. ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలన్నీ చలువ పందిళ్లు వేవారు. ప్రతిష్ఠాపన మహోత్సవం అనంతరం 25వేల మందికి ఏర్పాటు చేసిన మహా అన్నదానం కార్యక్రమం విజయవంతం కొరకు విశాలమైన స్థలంలో పెద్ద ఎత్తున స్టాల్స్, వాహనాల పార్కింగ్ స్థలాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

## స్ట్రాంగ్ రూమ్‌కు ఇవిఎం ,వివి ప్యాట్స్ తరలింపు

**ప్రజాపక్షం/చండూరుః** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భువనగిరి పరిధిలోని మునుగోడు నియోజకవర్గం కు సంబంధించిన ఎన్నికల సామాగ్రిని కట్టుదిట్టమైన భద్రతతో శనివారం నల్లగొండలోని ఇవిఎం గోడౌన్ నుండి నియోజకవర్గం కేంద్రమైన చండూరు డాన్‌బోస్కో జూనియర్ కళాశాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుబ్రహ్మణ్యం, చండూరు తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎన్నికల డిటి దీపక్, చండూరు సర్కిల్ సిఐ వెంకటయ్య, ఎస్ఐ సురేష్ కుమార్, ఐటిబిపి ఫోర్స్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆంజనేయులు,మల్లేశం, వెంకన్న, వెంకటేశం, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



## పాలిటెక్నిక్ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాపక్షం/నందికొండ :** నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2024 25 విద్యా సంవత్సరానికి గాను వివిధ కోర్సుల్లో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల ఏప్రిల్ 22 వరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రవేశ పరీక్ష మే 24 న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్రంలోని పేరుగాంచి ఈ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మొత్తం ఒక్కొక్క విభాగంలో 60 సీట్లు చొప్పున ఖాళీలు ఉన్నాయని, 100 రూపాయల అపరాధ రుసుముతో ఏప్రిల్ 24 వరకు,300 రూపాయల అపరాధ రుసుముతో ఏప్రిల్ 26 వరకు దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉందని ఆయన అన్నారు.

## గురుకుల ఫలితాలలో గ్రేట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్ :** మండల కేంద్రంలోని గ్రేట్ వే స్కూల్, శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు వివిధ రకాల పోటీ పరీక్షల్లో ప్రతిభను కనబరుస్తూ శుక్రవారం వెలువడిన ఐదవ తరగతి గురుకుల ఫలితాలలో మరోసారి తన సత్తా చాటారు. 5 వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో పాఠశాల నుండి ఏకంగా 118 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 102 మంది విద్యార్థులు వివిద గురుకుల విద్యాలయాల్లో సీట్లు సాధించి మరో రికార్డును సృష్టించారు. ఒక గురుకుల ఫలితాలే కాకుండా ఆలిండియా సైనిక్ స్కూల్, నవోదయ, తెలంగాణ సైనిక్ స్కూల్, ఏకలవ్య స్కూల్, సిబిఎస్ ఈ మోడల్ స్కూల్‌లలో ప్రతి సంవత్సరం సీట్లు సాధించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు ఎల్ బ్రహ్మాచారి అన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన విద్యార్దుల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంపికైన వారంతా భవిష్యత్తు పరంగా ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ మేరకు ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నాగయ్య, వెంకట్ రెడ్డి, మల్లయ్య, బషీర్, మంజుల, సాయి కుమార్, శ్రీనివాస్, మోక్షారాణి,శోభరాణి ,సరిత,సోనీ,కల్పన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్ని నివారణ అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అధ్యక్షుడు ఎన్‌విటి సభ్యులతో కలిసి అగ్ని మాపక నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అగ్ని మాపక సిబ్బంది అగ్ని నివారణ చర్యల గురించి మహిళలకు వివరించడం, మహిళలతో ప్రత్యేకంగా గ్యాస్ సిలిండర్లు లీకైనప్పుడు ఎలా నివారించాలి అనే దానిపై సిలిండర్లను ఆర్పి చూపించడం జరిగింది. అనంతరం ఎన్‌విటి మాట్లాడుతూ అగ్ని మాపక వారోత్సవాలలో భాగంగా కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు కొల్పోయిన అగ్ని మాపక దళ సిబ్బందికి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, నిరంజన్, సురేష్, శ్రీను, జగన్, ఆకాష్, అగ్ని మాపక సిబ్బంది ఎస్ఎఫ్ఓ రాజు, సునీల్‌వర్మ, నిరంజన్, ముత్యాలు, పరబ్రహ్మం, జయలక్ష్మి, శ్రీలత, పద్మ, విజయ, జ్యోతి, సుజాత, ప్రసన్న, భవాని, సంధ్య, కవిత తదిరులు పాల్గొన్నారు.

## టి-శాట్ అధ్యాపకుడి నియామకం



**ప్రజాపక్షం/డిండి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం రూపొందించిన టీశాట్ నిపుణ చానల్‌లో టెట్, డిఎస్సి రాయబోతున్న ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ అభ్యర్థులకు బోధన విధానాల విశ్లేషణ పై సలహాలు సూచనలు చేసే కార్యక్రమానికి మండలంలోని వావిల్‌కోల్ పాఠశాల ఉపాధ్యాయుడు బాలరాజు ఎంపికయ్యారు. ఉపాధ్యాయుడిగా, పోటీ పరీక్షల పుస్తక రచయితగా పెడగాలజికల్ అనలిస్ట్‌గా కృషి చేస్తున్న బాలరాజు సేవలు నిరుద్యోగ అభ్యర్థులు వినియోగించుకోవాలని టీశాట్ యాజమాన్యం కోరింది. ఇలాంటి ఉన్నత కార్యక్రమానికి ఎంపిక కావడం పట్ల పలువురు ఉపాధ్యాయులు, అధికారులు బాలరాజును అభినందిస్తున్నారు.

## రాజీవ్ ప్రాంగణ వేదిక ఏర్పాట్ల పరిశీలన



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 21న పట్టణంలోని మంత్రి ఉత్తమ్ నివాసం సమీపంలో నిర్వహించే నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక రాజీవ్ ప్రాంగణ వేదిక సభా ఏర్పాట్లను శనివారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్‌పాషాలు మాట్లాడుతూ ఎంపి ఎన్నికల సన్నాహక సమావేశానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎం.ఏ అబ్దుల్ మజీద్,పాశం రామరాజు,జంజిరాల సైదులు,రెడపంగు రాము, గుండా ఫణికుమారి, క్రాంతికుమార్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న తిరుకల్యాణ మహోత్సవాలు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి ఆలయం నందు అధ్యయన తిరుకళ్యాణ మహోత్సవములు శనివారం రెండవరోజుకు చేరుకున్నాయి.మహోత్సవములలో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారికి ఉదయం సేవాకాలం, ఆరగింపు, తీర్థప్రసాద గోష్టిని నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి అధ్యయనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలోఆలయ ఈవో ఎమ్.పి లక్ష్మ ణరావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమారచార్యులు,మనోహరచార్యులు,శ్రీనివాస చార్యులు,శేషాచార్యులు, లక్ష్మీ నాదాచార్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు యరగాని భిక్షం, నరసింహారావు, గురవయ్య, బత్తిని వీరబాబు, పార్థనబోయిన గంగయ్య, వేముల నరసింహారావు, మేరిగ కవిత, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యధిక మెజారిటీతో చామలను గెలిపించాలి



ప్రజాపక్షం /నార్కట్‌పల్లి : పార్లమెంట్ ఎన్నికలలో అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన మెజారిటీ కన్నా ఎక్కువ మెజారిటీతో అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిను గెలిపించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యులు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు భరత్, నాయకులు సంపత్, సమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

ప్రజాపక్షం /ఆలేరు : పార్లమెంటు ఎన్నికలలో నన్ను గెలిపిస్తే ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ రెడ్డి గెలుపు కోసం గడప గడప ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అప్పుల రాష్ట్రంగా సీఎం కేసీఆర్ కుటుంబం తయారు చేసిందని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాలు పందికొక్కులాగా తిని పేద కుటుంబాలకు నష్టం చేసే విధంగా కేంద్రం చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి మంచి పని చేశారన్నారు. అదేవిధంగా కేంద్రంలో కూడా అధికారంలోకి రావాలం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో



టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకశ్వరరాజు, కౌన్సిలర్ సునీత శ్రీనివాస్ రెడ్డి, సమంత నీలం పద్మా వెంకటస్వామి, ఆకవరం మోహన్ రావు, సందుల సురేష్, ముదిగొండ శ్రీకాంత్, బీజాన భాస్కర్, లోకేష్, తాళ్లపల్లి మహేష్, భాస్కర్, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి సి బి పరీక్షల్లో ఎన్‌జి విద్యార్థుల ప్రభంజనం

ప్రజాపక్షం/నల్లగొండ : దేశవ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో జరిగిన ఎన్‌సిసి సి, బి సర్టిఫికెట్ పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, ఎన్‌సిసి ఆఫీసర్ చిలుముల సుధాకర్ తెలిపారు. ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఎన్‌సిసి సర్టిఫికెట్ పరీక్షా ఫలితాల్లో ఇంత ఎక్కువ మొత్తంలో ఉత్తీర్ణులు కావడం ఇదే తొలిసారి అని గుర్తు చేశారు.సి సర్టిఫికెట్ పరీక్షల్లో 49 మంది కాడేట్లలో 42 మంది , అదేవిధంగా B బి సర్టిఫికెట్ పరీక్షల్లో 34మంది కాడేట్లలో 31 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రతిష్టాత్మక నాగార్జున కళాశాలలో ఎన్‌సిసిలో చేరటం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు వచ్చి ఇక్కడ విద్యనభ్యసిస్తున్నారన్నారు. సి సర్టిఫికెట్లో పాస్ అవ్వడం వల్ల భారత రక్షణ రంగంలో అగ్నివత్, అగ్నివీర్ లలో మెరుగైన అవకాశాలు ఉంటాయని, వీటితో



పాటు పోలీస్ ఉద్యోగాలను సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ సర్టిఫికెట్ దేశంలోని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా, కాడేట్లకు క్రమశిక్షణ, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ స్కిల్స్ డిగ్రీ స్థాయిలోనే ఎన్‌సిసి శిక్షణ పొందుతారని, భారత సాయుధ దళాలలో చేరాలనుకుంటే అది వారికి ప్రయోజనకరంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాడేట్స్ సాయి, వంశీ, ప్రవళిక, జయంత్, సాయి మాధవ్, చిన్మయి, కళ్యాణి, అనూష , ఇతర క్యాడట్లు పాల్గొన్నారు.

## అవినీతి అక్రమాలు చేసేవారు పార్టీలు మారుతుంటారు

ప్రజాపక్షం/ మర్రిగూడ : అవినీతి అక్రమాలు, భూకబ్జాలు చేసేవారు ఏ పార్టీ అధికారంలో ఉంటే అదే పార్టీలకు జంపు జిలానీలుగా మారుతుంటారని బిఆర్ఎస్ రాష్ట్ర



పార్టీ, నాయకులు అనంతుల రాజు గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ దంటు జగన్, మాజీ ఎంపిపి మెండు మోహన్ రెడ్డి, మర్రిగూడ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శంకర్ యాదవ్‌లు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవిస్తూ అక్రమాలకు అవినీతికి భూకబ్జాలు చేస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకుల కార్యకర్తలపై రెవెన్యూ అధికారులను పోలీస్ అధికారులను బెదిరిస్తూ తన చేతులలో పెట్టుకొని ప్రతిపక్ష పార్టీల నాయకుల కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి అక్రమంగా వారిపై కేసులు పెట్టించారన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆశీస్సులతో బిఆర్ఎస్ ప్రతినిధులుగా ఎన్నికై అధికారం కోల్పోగానే ఇతర పార్టీలకు జంపు జిలానీలు అవుతున్నారని ప్రజలు వీరికి తగిన గుణపాఠం చెప్తారని పార్టీలో ఉండి గ్రూప్ తగాదాలు సృష్టిస్తూ నాకేమీ ఎదురులేదన్నట్లుగా అహంకారుల ధోరణితో వ్యవహరించిన వారు పార్టీ నుండి వెళ్లి పోతేనే పార్టీ బలపడుతుందని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కెసిఆర్ ఆశీస్సులతో మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అండదండలతో బిఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని మూకుమ్మడిగా చెప్పారు. విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు బచ్చు రామకృష్ణ, రామిడి వెంకట రమణారెడ్డి, బాల్యం నరసింహ, పందుల యాదయ్య, నల్ల యాదయ్య, అంతి రెడ్డి, మాధవరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సిఎం కావడం ఖాయం

ప్రజాపక్షం/మునుగోడు : ఏపీలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. శనివారం చంద్రబాబునాయుడు జన్మదిన సందర్భంగా మునుగోడుమండల కేంద్రంలో టిడిపి కార్యాలయంలో టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74 వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో కెసిఆర్ చేసిన 10 సంవత్సరాల పాలన కంటే



ఆంధ్రాలో వైస్ జగన్ ఐదు సంవత్సరాల పాలన అధ్వానంగా ఉందని అందుకే కెసిఆర్ కంటే ఘోరంగా ఆంధ్రాలో జగన్ ఓడిపోతారని పేర్కొన్నారు. ఏపీ సీఎం కావడంతో పాటు దేశ రాజకీయాల్లో చంద్రబాబు మళ్ళీ కీలకపాత్ర పోషించనున్నారని పేర్కొన్నారు.

## గురుకులంలో విజయం సాధించిన విద్యార్థులకు అభినందన



ప్రజాపక్షం /ఆలేరు : గురుకుల పాఠశాల ఐదవ తరగతి ప్రవేశ పరీక్షల లో ఆలేరు పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న విజన్ వివేకానంద కోచింగ్ సెంటర్ 2023 24 సంవత్సరానికి గా 20 మంది విద్యార్థులు కోచింగ్ తీసుకోగా 13 మంది విద్యార్థులు విజయం సాధించారని సంస్థ అధినేత కమలాకర్ తెలిపారు శనివారం ఆలేరు పట్టణంలో వారు మాట్లాడుతూ కోచింగ్ సెంటర్ ప్రారంభించిన నాటి నుండి ఎన్నో విజయాలను తమ సొంతం చేసుకొని గడచిన ఏడు బ్యాచ్లో 210 మంది విద్యార్థులు కోచింగ్ తీసుకోగా 191 మంది అర్హత సాధించి తమ జీవిత గమ్యానికి పూలబాట వేసుకోవడం జరిగిందన్నారు అందుకు సహకరించిన విశార్ కాలేజ్ ప్రిన్సిపాల్ అయ్యప్ప సార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం /ఆలేరు : ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో కెసిఆర్ ఫంక్షన్ హాల్ లో 1990 91 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సన్మానించి షీల్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లారెడ్డి శ్రీనివాస చారి, అంజయ్య, మల్లేశం, పూర్వ విద్యార్థులు గ్యాదపాక నాగరాజు, వట్టిపు కుమార్, సుదగాని శ్రీనివాస్, నారి వీరస్వామి, శంకరయ్య, కందుల వెంకష్, సులోచన, శోభారాణి, జ్యోతి, శివకుమార్, మల్లేష్, వెంకష్, భాష శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎంపిపి



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు శనివారం పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. మండల పరిధిలోని కొర్ర తండాలో జరిగిన పలు వివాహాలకు, చింతకుంట్లలో బసవోజు మహేష్ నవ్యల కుమారుడు లితిష్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొని నూతన వధువరులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో కొర్ర తండా మాజీ సర్పంచ్ కొర్ర లచ్చిరాంనాయక్, మాజీ ఉప సర్పంచ్‌లు గంధం సురేష్, కొర్ర కవిత పాండు, ఏకుల సురేష్, రమేష్‌నాయక్, కొర్ర పంతు, లక్ష్మీ పతి, సుక్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్లో వ్యర్థాలు తొలగింపు



ప్రజాపక్షం/నందికొండ : నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీలో ఉన్న శివాలయం పుష్కరఘాట్ గత కొంత కాలంగా భారీగా వ్యర్థాలతో నిండిపోయి దుర్వాసనను వెదజల్లుతూ ఉంది. ఇక్కడికి నిత్యం అనేక ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్నానాలను ఆచరిస్తూ ఉంటారు. ఇక్కడ ఉన్న స్థానికులు,విహారయాత్రకు వచ్చే యాత్రికులు, భక్తులు ఈ వ్యర్థాల దుర్వాసనలతో తీవ్ర ఇబ్బందులు పడి అనారోగ్యానికి గురికావడం, ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో శనివారం వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందిని పిలిపించి శనివారం పుష్కర ఘాట్లో వ్యర్థాలను, చెత్తను తొలగించే పనిని ముమ్మురం చేశారు. ఈ విధంగా పేరుకుపోయిన చెత్తను వ్యర్థాలను తక్షణమే అధికారులు స్పందించి తొలగించే చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు,భక్తులు,యాత్రికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పేద మహిళలకు దుస్తుల పంపిణీ



**ప్రజాపక్షం/మునగాల :** మండల కేంద్రానికి చెందిన లకుమారపు రత్నమాల ఇటీవల మృతిచెందగా ఆమె జ్ఞాపకార్థం ఆమె భర్త అయిన ఆర్యవైశ్య నాయకులు, వ్యాపారవేత్త లకుమారపు ప్రసాద్, కుమారుడు కోడలు నాగరాజుశ్రీవైష్ణవి శనివారం మండలంలోని పేద మహిళలకు అందచేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తన భార్య పేరుమీదుగా మునుముందు పేద విద్యార్థులకు, నిరుపేద కుటుంబాలకు సేవా కార్యక్రమాల ద్వారా సహాయం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 22న కొండమల్లేపల్లి, పిఏపల్లిలో రోడ్డు షో

**ప్రజాపక్షం/దేవరకొండ :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి రోడ్డు షోను ఈనెల 22న కొండమల్లేపల్లి, పిఏపల్లి మండలాలలో నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్, పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జీ రెగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలో జరిగిన పిఏపల్లి, కొండమల్లేపల్లి మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం అన వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత ఉందని ఈనెల 22న కొండమల్లేపల్లి, పిఏపల్లి మండలాలలో జరిగే రోడ్డు షోలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే ప్రజలకు ఉపయోగం అందరం కంకణం కట్టుకుని కేసీఆర్‌ని నిలబెట్టేకుందాం అని బిఆర్ఎస్‌ను గెలిపించుకుందాం అన వారు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల్లోకి వెళ్ళాలి అని వాస్తవానికి పొలాలు ఎండి రైతులు ఇబ్బందులు పడుతుంటే అవి పట్టడం లేదని అన్నారు. అబద్దపు హామీలు ఇచ్చి ఓట్లు దండుకున్నారని ఓటు వేయించుకొని అబద్దపు పాలన చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు వెలుగురి వలపురెడ్డి, రమావత్ దస్రు, ముత్యపురావు, శ్రీను, తులసిరాం, సుధాకర్,స్వామి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని బంగారుగడ్డలో నిర్వహించిన ఛండీయాగంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛండీయాగంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు దైవ చింతనను కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో టిఎన్‌జిఒ ఉపాధ్యక్షుడు మృతి

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మిర్యాలగూడ టీఎన్‌జీవో యూనిట్ ఉపాధ్యక్షుడు షేక్ మౌలానా(48) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. ప్రస్తుతం ఆయన మిర్యాలగూడ నీటి పారుదల శాఖ డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. టీఎన్‌జీవో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మౌలానా కృషి చేశారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతదేహాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఈఈ లక్ష్మణ్, ఏఈ అహ్మదుల్లా, టీఎన్‌జీవో నాయకులు లక్ష్మణ్, చంద్రారెడ్డి, ముబీన్, సైదులు, గంగపుత్ర, జానిపాషా, నుశ్రత్‌అలీ, ఆంజనేయులు, వెంకటరామయ్య, అజీముద్దీన్, కౌన్సిలర్ ఇలియాజ్‌ను నివాళులర్పించారు.

# ఎంపిగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి..




**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ కోరారు. శనివారం భువనగిరి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా శ్యామ మల్లేష్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుండి హైస్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు జరగడంలేదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాయని, సాగు తాగునీరు అందిస్తూ సకాలంలో రైతులకు రైతుబంధు అందించామని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒకటి కూడా అమలు చేయలేదని ఆరోపించారు. రైతుబంధు 15000 ఇస్తామని, ధాన్యం కొనుగోలు పై 500 బోనస్ ఇస్తామని, నెలకు 4000 పెన్షన్ అందజేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలను మోసం చేసిందని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హరిశంకర్ గౌడ్, స్వామి యాదవ్,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య, మండల నాయకులు యాస ఇంద్రారెడ్డి, పి. పూర్ణచందర్ రాజు, కోరే బిక్షపతి, ఎంపీటీసీ యాస కవిత, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం అభ్యర్థి పర్యటనను విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/నూతనకల్ :** ఈ నెల 23వ తేదీన నియోజకవర్గంలోని నూతనకల్, తుంగతుర్తి, మద్దిరాల మండలాలలో జరుగు సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎం.డి జహంగీర్ పర్యటనను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తున్న జహంగీర్‌ను ప్రజలందరూ ఆదరించి ఓట్లు వేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రతి పేద కుటుంబానికి 15 లక్షల రూపాయలు అకౌంట్‌లో వేస్తామని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిందన్నారు.రైతాంగానికి తీవ్ర నష్టం చేసే విధంగా తెచ్చిన వ్యవసాయ చట్టాలపై మరో స్వతంత్ర పోరాటం చేయడంతో వాటిని రద్దు చేసిందన్నారు.మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై అవగాహన కలిగి పార్లమెంట్‌లో ప్రస్తావించే నాయకుడు జహంగీర్ అని అన్నారు. ప్రజాసమస్యలు పరిష్కారం కావాలంటే జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపాలని పిలుపునిచ్చారు.ఈ నెల 23న జరిగే పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ పర్యటనను విజయవంతం చేయడం కోసం ఆయా గ్రామశాఖల పార్టీ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పర్యటన సందర్భంగా గ్రామాలలో పార్టీ శ్రేణులను,ప్రజలందరిని కలుసుకుని సిపిఎం పార్టీకి ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి,కందాల శంకర్‌రెడ్డి,బూర శ్రీనివాస్,పులుసు సత్యం, సిపిఎం మద్దిరాల మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ వసతి గృహాల తనిఖీ



**ప్రజాపక్షం/గుండాల :** బిజేవైఎం జిల్లా పిలుపు మేరకు గుండాల మండలంలోని బిజేవైఎం మండల అధ్యక్షులు సింగారం రాజు ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ వసతి గృహం, కస్తూర్బా పాఠశాల, మోడల్ పాఠశాలలోని వంటశాలలను సందర్శించి తనిఖీ చేయడం జరిగింది. గత కొద్ది రోజుల క్రితం భువనగిరిలోని గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని పాతిక మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ప్రశాంత్ అనే విద్యార్థి మరణించడం జరిగింది. ఇలాంటి సంఘటనలు మండలంలో జరగకుండా చేసిన తనిఖీలలో భాగంగా మోడల్ పాఠశాలలో వంట గది లేక పరిసరాలు పరిశుభ్రం లేని చోట వంట చేయడం వల్ల విద్యార్థులు తినే ఆహారం కలుషితం అయ్యే అవకాశం ఉన్నాయని పాఠశాల అధికారులకి తెలియజేయడం జరిగింది. దానికి స్పందించిన అధికారులు వంట గది ఏర్పాటు కోసం ప్రభుత్వానికి తెలియజేసిన కూడా ఎలాంటి ప్రతిస్పందన రావడం లేదని తెలిపారు.

## మోదీ గెలుపుకు మహిళలు కృషి చేయాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మహిళా అభివృద్ధే లక్ష్యంగా మహిళల అభ్యున్నతి కొరకు ఎంతో కృషి చేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా మే 13న జరిగే ఎన్నికలో బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జ్ బంగారు శృతి పిలుపునిచ్చారు.బిజెపి కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మోదీ ప్రభుత్వంలోనే మహిళలకు సమన్వయమైన హక్కులు సాధించగలుగుతున్నామని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఈసారి 400 సీట్లతో మోదీ మూడోసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని అందుకు మహిళలు ప్రచారాన్ని ముమ్మరం చేసి బిజెపి గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కొండేటి సరిత, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, బండారు ప్రసాద్, డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, బొబ్బ భాగ్యరెడ్డి, కంకణాల నివేదిత రెడ్డి,కన్మంతరెడ్డి శ్రీదేవి రెడ్డి, మందడి కరుణ, శానంపూడి రజిత, రావేల కాశమ్మ పాల్గొన్నారు.

## వడాయిగూడెం గ్రామంలో వాసవి నిత్య అన్నదాన సత్రము



**ప్రజాపక్షం /భువనగిరిరూరల్ :** మండలంలోని వడాయిగూడెం గ్రామంలో వాసవి నిత్య అన్నదాన సత్రము ట్రస్ట్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శనివారం మంగళ వాయిద్య ఘోషణ, గణపతి ప్రార్థన, గోపూజ, గవ్యాంత పూజలు, వాస్తు పూజ, వాస్తు హోమము, వాస్తు బలి, ధాన్యాధివాసము, మూల మంత్ర ఆహ్వానములు, శాంతి కుంభ స్థాపన, మంటప అర్చన, రాజోపచారములు నీరాజన మంత్ర పుష్పములు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలోని బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీ శివ చరణ్ గురూజీ సానగుండా కిరణ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఐతరాములు, ప్రధాన కార్యదర్శి ఇరుకుల రామకృష్ణ, కోశాధికారి షీల విజయకుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఫౌండర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి



**ప్రజాపక్షం/ రామన్నపేట :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో వ్యాపారస్థులను, వివిధ కుల వృత్తిదారులను కలుసుకోని ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే పేద ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి ఉద్యోగుల కృషి అభినందనీయం

**ప్రజాపక్షం/కోదాడ :** ఆర్టీసీ డిపోను లభాల బాటలో నడిచేందుకు కృషి చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు అభినందనీయులని ఉమ్మడి నల్లగొండ జిల్లా రీజనల్ మేనేజర్ ఎస్.శ్రీదేవి అన్నారు. శనివారం ఆర్టీసీ డిపోలో మార్చి నెలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన డ్రైవర్లు, కండక్టర్లకు ప్రగతి చక్ర అవార్డులను ప్రధానం చేసి మాట్లాడారు. ఆర్టీసీ ఎండి. సజ్జనార్ ప్రవేశపెట్టిన లక్షే లక్ష్యం ఛాలెంజ్‌ను విజయవంతం చేయాలని కోరారు. ప్రయాణికుల సేవే కర్తవ్యంగా ఆర్టీసీ ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీహర్ష, అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, రాజేష్, డ్రైవర్లు,కండక్టర్లు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఆర్‌సిఓ తనిఖీ

**ప్రజాపక్షం/నడిగూడెం :** మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను శనివారం నల్లగొండ ఆర్‌సీవో హెచ్. అరుణకుమారి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున వడదెబ్బ సోకకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వార్షిక పరీక్షలు పరిశీలించారు. ఎస్ఏ 2 పరీక్షల నిర్వహణ తీరును సమీక్షించారు.ఈ నెల 23న పాఠశాల చివరి పనిదినం కావడంతో పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాలను వెంటనే మూల్యాంకనం చేసి మార్కులు విద్యార్థులకు తెలపాలన్నారు. ప్రోగ్రెస్ కార్డులు విద్యార్థులకు అందచేయాలని సూచించారు. డార్మెటరీ, డైనింగ్ హాల్, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు పూర్తయినందున ఫలితాలు ఎంతశాతం వస్తాయని అడిగి తెలసుకున్నారు. ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పలు సూచనలు చేశారు.ఐదవ తరగతిలో ప్రవేశానికి పరీక్షా ఫలితాలు ప్రకటించినందున సీట్లు సాధించిన విద్యార్థులను వెంటనే జాయిన్ చేయించు కోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ వసంత, రేణుక,ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.